

మానిక్‌బండార్‌లో రోడ్‌షోకు హాజరైన జనం

# జోష్ నింపిన హరీశ్‌రావు పర్యటన

- ఆకట్టుకున్న మంత్రి ప్రసంగం
- హాజరైన వేలాదిమంది ప్రజలు
- నందిపేట్, మానిక్‌భండార్‌లో రోడ్‌షోల విజయవంతం

నందిపేట్, నవంబర్ 18 : ఎన్నికల ప్రచారంలో భాగంగా రాష్ట్ర ఆరోగ్యశాఖ మంత్రి తన్నీరు హరీశ్‌రావు శనివారం ఆర్మూర్ నియోజకవర్గంలోని మాక్లూర్ మండలం మానిక్‌భండార్, నందిపేట్ మండల కేంద్రంలో నిర్వహించిన రెండు రోడ్‌షోలు సక్సెస్ అయ్యాయి. ఆయన పర్యటన గులాబీ శ్రేణులతోపాటు స్థానికుల్లో ఎంతో జోష్ నింపింది. రోడ్‌షోకు వచ్చిన మంత్రి హరీశ్‌రావుకు ప్రజలు బోనాలు, మంగళహారతులతో డప్పువాయిద్యాల మధ్య పటాకులు కాలుస్తూ ఘనస్వాగతం పలికారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ప్రత్యర్థి పార్టీలకు చురుకలు వేస్తూనే ఇప్పటివరకు అమలు చేసిన పథకాలతో పాటు మ్యానిఫెస్టోలో రూపుదిద్దుకున్న కొత్త పథకాలను ప్రజలకు వివరించారు. బీఆర్‌ఎస్‌కు ఓటు వేయాలని అభ్యర్థించారు. రెండు చోట్ల సుమారు అరగంటకు పైగా సాగిన ప్రసంగం ఎంతో ఆకట్టుకుంది. మానిక్‌బండార్, నందిపేట్ రోడ్‌షోలకు స్థానికులతో పాటు చుట్టుపక్కల గ్రామాల నుంచి మహిళలు వేలాదిగా తరలివచ్చారు. ఆయన ప్రసంగాన్ని శ్రద్ధగా విన్నారు. ప్రజల చప్పట్లు, ఈలలతో రోడ్డు షో ప్రాంగణమంతా మారుమోగింది.



మానిక్‌బండార్‌లో మాట్లాడుతున్న మంత్రి హరీశ్‌రావు

ఎమ్మెల్యే అభ్యర్థి జీవన్‌రెడ్డి పేరులోనే విజయముందని, రాబోయే ఎన్నికల్లో గెలుపు ఖాయమని మంత్రి జోస్యం చెప్పారు.

ప్రత్యేక హెలికాప్టర్‌లో జిల్లాకు చేరుకున్న మంత్రి నిజామాబాద్‌లో పర్యటన ముగిసిన తర్వాత రోడ్డు గుండా మానిక్‌భండార్‌కు వచ్చారు. అక్కడి నుంచి నందిపేట్‌కు చేరుకున్నారు. రోడ్‌షో ముగిశాక వెళ్లేందుకు ఆయన కోసం హెలికాప్టర్ నందిపేట్‌కు వచ్చింది. నందిపేట్ సెజ్‌లో హెలిప్యాడ్ ఏర్పాటు చేశారు. నందిపేట్‌లో రోడ్‌షో ముగిసిన తర్వాత హెలిప్యాడ్ వద్దకు చేరుకుని హెలికాప్టర్‌లో తిరుగు ప్రయాణమయ్యారు. కార్యక్రమానికి బీఆర్‌ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి ఆశన్నగారి జీవన్‌రెడ్డి, జడ్పీచైర్మన్ దాదన్నగారి విఠల్‌రావు, ఆయా మండలాల ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## నిబంధనలు పాటించాలి

ఆర్మూర్‌టౌన్, నవంబర్18: ఈనెల 30న అసెంబ్లీ ఎన్నికలు నిర్వహించనున్నందున సంబంధిత అధికారులు నిబంధనలు పాటించాలని ఎన్నికల పరిశీలకుడు సుబ్రా చక్రవర్తి అన్నారు. పట్టణంలోని తహసీల్ కార్యాలయంలో అసెంబ్లీ ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థులు, ఏజెంట్లు, ఎన్నికలు సిబ్బందికి ఈవీఎం, వీవీప్యాట్‌లపై రెండో విడుత ర్యాండమైజేషన్ నిర్వహించారు. ఓటరు సమాచార చీటీల పంపిణీ సకాలంలో పూర్తి చేయాలన్నారు. కార్యక్రమంలో ఎన్నికల అధికారులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఎన్నికల పరిశీలకుడు సుబ్రా చక్రవర్తి

VIJETHA DEGREE & PG COLLEGE ARMOOR
Management Seats Available in Regular PG Courses
M.Sc : Zoology, Botany, Computer, MA:Telugu
Contact:
9848011253
9490512234

## విద్యార్థులకు వాలీబాల్స్ అందజేత

ఆర్మూర్, నవంబర్18: మండలంలోని మగ్గిడి ఉన్నత పాఠశాలలో ఆర్మూర్ పట్టణానికి చెందిన గుండేది బాల్‌రెడ్డి అందజేసిన నాలుగు వాలీబాల్స్‌ను శనివారం పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ధర్మగడ్డ హరిత విద్యార్థులకు అందజేశారు. కార్యక్రమంలో ఉపాధ్యాయురాలు గీత, వ్యాయామ ఉపాధ్యాయుడు తొర్లికొండ మధుసూదన్‌యాదవ్, క్రీడాకారులు పాల్గొన్నారు.



విద్యార్థులకు వాలీబాల్స్‌ను అందజేస్తున్న హెచ్‌ఎం హరిత



ఎమ్మెల్యే జీవన్‌రెడ్డి సమక్షంలో బీఆర్‌ఎస్‌లో చేరుతున్న నాయకులు

# బీఆర్‌ఎస్‌లోకి భారీగా చేరికలు

ఆర్మూర్, నవంబర్18: అంకాపూర్ గ్రామంలోని ఎమ్మెల్యే నివాసంలో శనివారం మాక్లూర్ మండలం చిన్నాపూర్ గ్రామానికి చెందిన యువకులు, ఇతర మండలాలకు చెందిన పలువురు మహిళలు శనివారం ఆర్మూర్ బీఆర్‌ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి ఆశన్నగారి జీవన్‌రెడ్డి సమక్షంలో పార్టీలో చేరారు. వారందరికీ జీవన్‌రెడ్డి గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. రాష్ట్రంలో కేసీఆర్ ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలకు ఆకర్షితులమై బీఆర్‌ఎస్‌లో చేరినట్లు వారు తెలిపారు. జీవన్‌రెడ్డి మాట్లాడుతూ గ్రామాల్లో బీఆర్‌ఎస్ ప్రభుత్వం పదేండ్లలో చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ పథకాలను వివరించి బీఆర్‌ఎస్‌కు ఓటు వేసేలా చూడాలని అన్నారు. పార్టీలో చేరిన వారికి తగిన గుర్తింపు ఉంటుందని జీవన్‌రెడ్డి తెలిపారు. కార్యక్రమంలో జీవన్‌రెడ్డి సతీమణి రజితారెడ్డి, బీఆర్‌ఎస్ నాయకులు పాల్గొన్నారు.

# బీఆర్‌ఎస్‌తోనే సంక్షేమం



35వ వార్డులో ప్రచారం నిర్వహిస్తున్న బీఆర్‌ఎస్ నాయకులు

ఆర్మూర్‌టౌన్, నవంబర్18: బీఆర్‌ఎస్‌తోనే సంక్షేమ పథకాల అమలు సాధ్యమని, జీవన్‌రెడ్డిని మరోసారి ఆశీర్వదించి ఎమ్మెల్యేగా గెలిపించాలని బీఆర్‌ఎస్ నాయకులు కోరారు. నియోజకవర్గంలోని పలుచోట్ల శనివారం పార్టీ నాయకులు ప్రచారం నిర్వహించారు. పట్టణంలోని 35వ వార్డులో మాజీ కౌన్సిలర్, సీనియర్ నాయకుడు సడక్ వినోద్‌తోపాటు నాయకులు ఎమ్మెల్యే జీవన్‌రెడ్డికి ఓటు వేయాలని కోరుతూ ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సీఎం కేసీఆర్, ఎమ్మెల్యే జీవన్‌రెడ్డి చేపట్టిన అభివృద్ధి పనులను ప్రజలకు వివరించారు. నియోజకవర్గంలో గత ప్రభుత్వాలు 60ఏండ్లలో చేయని అభివృద్ధిని ఆర్మూర్ ఎమ్మెల్యే జీవన్‌రెడ్డి 9 ఏండ్లలో చేసి చూపారని అన్నారు. జీవన్‌రెడ్డిని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని ఓటర్లను కోరారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## వృద్ధులకు దుప్పట్లు, వాకర్ స్టాండ్స్ పంపిణీ

ఆర్మూర్, నవంబర్18: ఆర్మూర్ మండలం అంకాపూర్ గ్రామంలోని లాలన వృద్ధాశ్రమంలో శనివారం రోటరీ క్లబ్ ఆఫ్ ఆర్మూర్ ఆధ్వర్యంలో వృద్ధులకు దుప్పట్లు, వాకర్ స్టాండ్స్, పండ్లను పంపిణీ చేశారు. కార్యక్రమంలో రోటరీ క్లబ్ అధ్యక్షుడు గోపి, ప్రాజెక్టు చైర్మన్, స్పాన్సర్ పట్వారి తులసీ, కోశాధికారి లక్ష్మీనారాయణ, రోటరీ ప్రతినిధులు పుష్పకర్ రావు, ప్రవీణ్ పవార్, గోనె దామోదర్, వన్నెల్ దాసు రాము, ఆశ్రమ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



దుప్పట్లు, వాకర్ స్టాండ్స్, పండ్లు అందజేస్తున్న రోటరీ ప్రతినిధులు

SRI NEELAKANTESHWARA SWAMY TEMPLE
KANTESHWAR (V & M), NIZAMABAD (Dist.)
E-PROCUREMENT TENDER NOTICE
Rc.No.15//2023 Dated: 18-11-2023
e-Procurement tenders are invited for **SUPPLY OF PROVISIONS** for a period of one (1) Year i.e., from 01-12-2023 to 30-11-2024 as detailed in tender schedules of SRI NEELAKANTESHWARA SWAMY TEMPLE, KANTESHWAR.
For details visit the below website: https://tender.telangana.gov.in
For further details, you may contact the devasthanam authorities on phone no: 9848055851
Sd/- EXECUTIVE OFFICER
SRI NEELAKANTESHWARA SWAMY TEMPLE
KANTESHWAR (V & M), NIZAMABAD.

## ఖర్చుల రిజిస్టర్‌ను తీసుకురావాలి

ఆర్మూర్‌టౌన్, నవంబర్18: అసెంబ్లీ ఎన్నికల్లో పోటీ చేస్తున్న అభ్యర్థుల ఖర్చుల వివరాల రిజిస్టర్‌ను పట్టణంలోని తహసీల్ కార్యాలయంలో ఈనెల 19, 23, 27 తేదీల్లో పరిశీలిస్తామని ఎన్నికల అధికారి వినోద్ కుమార్ శనివారం ఒక ప్రకటనలో కోరారు. అభ్యర్థులు తమ ఖర్చుల రిజిస్టర్‌ను ఆయా తేదీల్లో తీసుకురావాలన్నారు.

## గంజాయి పట్టివేత

ఆర్మూర్‌టౌన్, నవంబర్18: పట్టణంలోని పెర్కిట్ చౌరస్తా వద్ద శనివారం మధ్యాహ్నం 300 గ్రాముల గంజాయిని పట్టుకున్నట్లు ఆర్మూర్ ఎక్సైజ్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ స్టీవెన్సన్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అనుమానాస్పదంగా తిరుగుతున్న అంజాద్‌ను విశ్వసనీయ సమాచారం మేరకు అరెస్ట్ చేశామని తెలిపారు. అతని వద్ద నుంచి గంజాయి ప్యాకెట్లను స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. నిందితుడిపై కేసు నమోదు చేసి కోర్టులో హాజరు పరిచినట్లు తెలిపారు. కార్యక్రమంలో ఎక్సైజ్ శాఖ పోలీసులు పాల్గొన్నారు.

## వీఆర్‌ఈసీలో ప్రాంగణ నియామకాలు

మాక్లూర్, నవంబర్18: మండలంలోని మానిక్‌బండార్‌లోని వీఆర్‌ఈసీలో శనివారం హైదరాబాద్‌కు చెందిన టాటాస్ట్రివ్ సంస్థ ఆధ్వర్యంలో ప్రాంగణ నియామకాలు నిర్వహించారు. బీటెక్ పూర్తి చేసిన విద్యార్థులు ఇంటర్వ్యూలకు హాజరయ్యారు. 22 మంది విద్యార్థులు ఉద్యోగాలకు ఎంపికైనట్లు సంస్థ ప్రతినిధి బాషా తెలిపారు. టాటా టెక్నాలజీస్ సంస్థలో వివిధ విభాగాల్లో వీరికి ఉద్యోగాలు కల్పిస్తామని పేర్కొన్నారు. కార్యక్రమంలో ప్లేస్‌మెంట్ అధికారి శ్రీకాంత్, ప్రిన్సిపాల్ గణేశ్, పీఆర్వో వాసుగౌడ్ పాల్గొన్నారు.